నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
# సంగారెడ్డి
గురువారం 20 జూలై 2023 | THURSDAY, JULY 20, 2023 | SANGAREDDY | పేజీలు : 12 PAGES




సిద్దిపేటరూరల్ మండలం రాఘవాపూర్ రైతువేదిక వద్దకు వస్తున్న మంత్రి హరీశ్‌రావుతో రైతుల కరచాలనం

## కుట్రల కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

**కాంగ్రెస్ అంటేనే కాలిపోయే మోటర్లు.. పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు**

8

- చంద్రబాబు వారసుడు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి
- మూడు గంటల విద్యుత్‌పై రచ్చబండ వద్ద చర్చ పెట్టాలి
- రైతుబాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్
- మూడు గంటల విద్యుత్ కావాలా... మూడు పంటలు కావాలా ప్రజలే తేల్చుకోవాలి
- బీఆర్‌ఎస్ పాలనలో రైతురాజ్యం
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- రాఘవాపూర్ రైతు వేదికలో సమావేశం
- పెద్దఎత్తున హాజరైన రైతులు, ప్రజాప్రతినిధులు

**కుట్రల కాంగ్రెస్‌ను బొందపెట్టాలని** ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ రైతు వేదికలో బుధవారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. పెంచిన విద్యుత్ బిల్లులు తగ్గించమంటే కాల్చి చంపించిన మాజీ సీఎం చంద్రబాబు అసలైన వారసుడు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, కాలిపోయిన మోటర్లు, ఎండిపోయిన నారుమడులు కనిపించేవని గుర్తుచేశారు. దేశంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. మూడు గంటల విద్యుత్‌పై రచ్చబండ వద్ద రైతులు చర్చపెట్టాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించి పంటలకు సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. రైతులు ఐక్యంగా ఉండి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నేడు దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ ఎదిగిందన్నారు.

*– సిద్దిపేట, జూలై 19*



సదాశివపేట మండలం నందికంది వద్ద అలుగుపారుతున్న గంగకత్వ చెరువు

## ముసురేసింది..

- సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో మూడు రోజులుగా ఎడతెరిపిలేని వాన
- ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు
- రైతులకు ఊరటనిచ్చిన వర్షం
- వరద పెరగడంతో నిండుతున్న ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు
- సంగారెడ్డి జిల్లాలో 282 మీ.మీటర్లు నమోదు
- మెదక్ జిల్లాలో 42.1 మీ.మీటర్ల వర్షపాతం
- సింగూరు ప్రాజెక్టులోకి 2,875 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

-లోపలి పేజీల్లో..



మెదక్ మండలంలో వరి నాట్లు..

**సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో మూడు రోజులుగా** కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు జలకళ ను సంతరించుకున్నాయి. మొదట్లో ఆశించిన స్థాయిలో వానలు కురువకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు కురుస్తున్న వానలతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లాల్లో ముందుగా వేసిన పంటలు ముసురుకు అక్కడక్కడ కొద్దిగా దెబ్బ తిన్నాయి. బుధవారం సంగారెడ్డి జిల్లాలో 282 మీ.మీటర్లు, మెదక్ జిల్లాలో 42.1 మీ.మీటర్ల వర్షపాతం నమోదైంది. వనదుర్గా, సింగూరు, నల్లవాగు ప్రాజెక్టులకు ఎగువ ప్రాంతాల నుంచి వరద వస్తున్నది. మరో మూడురోజులపాటు వానలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ ప్రకటించింది.

- మెదక్/సంగారెడ్డి, న్యూస్ నెట్‌వర్క్, జూలై 19

## గర్జించిన రైతులోకం

- రైతు వేదికల్లో కొనసాగుతున్న అవగాహన సమావేశాలు
- కాంగ్రెస్‌పై మండిపడిన రైతులు
- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన కర్షకులు
- మూడు పంటల ప్రభుత్వమే కావాలంటూ తీర్మానాలు
- హస్తం పార్టీకి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యేల పిలుపు

-లోపలి పేజీల్లో..

**రేవంత్‌రెడ్డి** వ్యాఖ్యలపై రైతన్నల ఆగ్రహం కొనసాగుతున్నది. మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో మూడోరోజు రైతు వేదికల్లో అవగాహన సమావేశాలు జరిగాయి. వర్షం పడుతున్నా రైతులు భారీగా తరలివచ్చారు. కాంగ్రెస్ నీచ రాజకీయాలను ఎండగట్టారు. రైతుల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. రైతుబాంధవుడు సీఎం కేసీఆర్ అని, ఆయనతోనే నేడు వ్యవసాయం పండుగలా మారిందన్నారు. బుధవారం కోహీర్ మండలం గొటిగార్‌పల్లి రైతువేదికలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట రైతువేదికలో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో రైతులు నిరసన చేపట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు.

- కోహీర్/ పుల్కల్ / చౌటకూర్, జూలై 19




కోహీర్: గొటిగార్‌పల్లిలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రైతులు, ఎమ్మెల్యే మాణిక్‌రావు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు



బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన వారితో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## బీఆర్‌ఎస్ జోష్

*మెదక్‌లో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 150 మంది చేరిక*

మెదక్ బీఆర్‌ఎస్‌లో జోష్ పెరిగింది. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. బుధవారం రాత్రి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామ కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువ నాయకులు 100మంది, ఇతర నాయకులు 50మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరుతున్నాయని, వాటికి ఆకర్షితులై అనేక మంది బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు.

- మెదక్, జూలై 19 (నమస్తేతెలంగాణ)